

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, నమస్తేతెలంగాణ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ పీ అశోక్‌కుమార్, ప్రకటనల మేనేజర్ సూరయ్య

హనుమకొండలో అలరించిన ఆటోషో

- ప్రారంభించిన ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి, జడ్పీ మాజీ చైర్మన్
- నమస్తేతెలంగాణ-తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహణ

హనుమకొండ చౌరస్తా, మార్చి 8 : నమస్తే తెలంగాణ-తెలంగాణటుడే ఆధ్వర్యంలో హనుమకొండలోని కుడా హయగ్రీవాచారి మైదానంలో నిర్వహించిన ఆటోషోకు విశేష స్పందన వచ్చింది. మారుతి సుజుకి, స్కొడా, టీవీఎస్, విన్, కియా , ఆదర్శ, నెక్సా, గ్రీన్ హోండా, హ్యాపీ, యమహా, ప్రైడ్ సిట్రోన్, రాం గ్రూప్, ఎంజీ యాజమాన్యాలు తమ లేటెస్ట్ కార్లు, బైక్‌లను ప్రదర్శనలో ఉంచారు. రెండు రోజుల పాటు జరిగే ఆటోషోను శనివారం ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు ప్రారంభించారు. వినియోగదారులు స్టాళ్లను సందర్శించి అక్కడికక్కడే బుక్ చేసుకున్నారు. ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి మాట్లాడుతూ వాహన ప్రేమికుల కోసం 'నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే' ఆటోఎక్స్‌పో షో నిర్వహించడం అభినందనీయమన్నారు. హనుమకొండ జడ్పీ మాజీ చైర్మన్ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ బైకులు, కార్లు కొనాలనుకునేవారి కోసం ఒకే వేదికపైకి వివిధ కంపెనీలకు చెందిన వాహనాలు రావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో 'నమస్తే తెలంగాణ' వరంగల్ యూనిట్ బ్రాంచ్ మేనేజర్ అశోక్‌కుమార్, ఎడిషన్ ఇన్‌చార్జి కిరణ్‌కుమార్, బ్యూరో ఇన్‌చార్జి గోపాల్, మార్కెటింగ్ మేనేజర్ సూరయ్య, సర్క్యులేషన్ మేనేజర్ సురేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్ రమేశ్, రఘు, కరీంనగర్, వరంగల్ డీసీసీబీ డైరెక్టర్లు రవీందర్‌గౌడ్, చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ జడ్పీటీసీ సారంగపాణి, నల్లబెల్లి సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి, ఎల్కతుర్తి సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, ఎల్కతుర్తి మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేశ్ పాల్గొన్నారు.

అందుబాటులో 'రియల్' ధరలు ఉండాలి

ప్రాపర్టీ షో ప్రారంభోత్సవంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

- 'నమస్తే తెలంగాణ' కృషి అభినందనీయమని ప్రశంస
- ఒకే గొడుగు కిందకు రియల్టర్లు, బిల్డర్లు, కొనుగోలుదారులు

నిజామాబాద్‌లో ప్రాపర్టీ షోలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, నమస్తేతెలంగాణ ఏడీవీటీ జీఎం సురేందర్‌రావు. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, జడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ మేయర్ నీతూకిరణ్

ఖలీల్‌వాడి (నిజామాబాద్), మార్చి 8: కష్టకాలంలో ఉన్న రియల్ ఎస్టేట్ రంగాన్ని ప్రోత్సహించేందుకు నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి కొనియాడారు. రియల్టర్లు, బిల్డర్లు, కొనుగోలుదారులను ఒకే గొడుగు కిందకు తీసుకురావడానికి ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. 'నమస్తే తెలంగాణ-తెలంగాణ టుడే' ఆధ్వర్యంలో నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రాపర్టీ షోను నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్ గుప్తాతో కలిసి శనివారం ప్రారంభించారు. షోలో కొలువుదీరిన 22 స్టాల్స్‌ను పరిశీలించి, ప్రాజెక్టుల గురించి తెలుసుకున్నారు. అనంతరం వేముల మాట్లాడుతూ.. ప్రాపర్టీ షోను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నచ్చిన ప్లాట్లు, ఫ్లాట్లు కొనుక్కునే అవకాశం ఇక్కడ ఉందని తెలిపారు. నిజామాబాద్‌తో పాటు హైదరాబాద్‌కు చెందిన సంస్థలు పాల్గొనడం అభినందనీయమని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా అన్నారు. మహిళా దినోత్సవం రోజున నిర్వహిస్తున్న ఈ షో ద్వారా భర్తలు భార్యలకు అద్భుమైన గిఫ్ట్ ఇవ్వడానికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. జడ్పీ మాజీ చైర్మన్ విఠల్‌రావు, మాజీ మేయర్ నీతూకిరణ్, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు సిర్ప రాజు, నేత సత్యప్రకాశ్, శంకర్, నమస్తే తెలంగాణ బీఎం ధర్మరాజు, ఎడిషన్ ఇన్‌చార్జి లక్క రమేశ్, బ్యూరో ఇన్‌చార్జి జూపల్లి రమేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

పర్మిషన్లు ఉన్న ప్రాపర్టీస్‌కు మాత్రమే అనుమతిస్తున్నాం..

నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిజామాబాద్, కరీంనగర్‌లో ప్రాపర్టీషో, వరంగల్‌లో ఆటోషో శని,ఆదివారాల్లో నిర్వహిస్తున్నాం. అన్ని పర్మిషన్స్‌ఉన్న ప్రాపర్టీస్‌నే అనుమతించాం. ఒకే వేదికపై ప్లాట్స్, విల్లాస్, ఫ్లాట్స్, సోలార్, సిమెంట్ ఉత్పత్తులు అందుబాటులో ఉండడంతో నిర్ణయాలు తీసుకోవడం సులువుగా ఉంటుంది. అన్ని రకాల వాహనాలు ఒకే గొడుగు కిందకు రావడంతో వాహనం స్టయిల్, మైలేజ్, ధర చూసుకోవచ్చు. బ్యాంకులు రుణసదుపాయానికి సిద్ధంగా ఉన్నాయి.

- ఎన్ సురేందర్‌రావు, జనరల్ మేనేజర్(ప్రకటనలు) నమస్తేతెలంగాణ,తెలంగాణ టుడే

ఆటోషోను ప్రారంభిస్తున్న కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, చిత్రంలో ఐఎంఏ అధ్యక్షుడు నరేశ్, గైనకాలజిస్టు విజయలక్ష్మి, నమస్తే తెలంగాణ కరీంనగర్ బ్రాంచి మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కే ప్రకాశ్‌రావు, యాడ్స్ మేనేజర్ రేణ మల్లయ్య

కరీంనగర్‌లో ప్రాపర్టీ షో గ్రాండ్ సక్సెస్

- ప్రారంభించిన ఆర్డీవో మహేశ్వర్
- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు

కరీంనగర్ కార్పొరేషన్, మార్చి 8: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తాలోని శ్రీరాజరాజేశ్వర కల్యాణమండపంలో శనివారం నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాపర్టీ షో మొదటి రోజు గ్రాండ్ సక్సెస్ అయ్యింది. కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, ఐఎంఏ అధ్యక్షుడు నరేశ్, ప్రముఖ గైనకాలజిస్టు విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ప్రతి స్టాల్ వద్దకు వెళ్లి ఆయా సంస్థల వివరాలు తెలుసుకున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ రియల్ సంస్థలు, బిల్డర్స్, బ్యాంకులు, సోలార్ సంస్థలు స్టాల్స్ ఏర్పాటు చేయగా జిల్లా ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి నిర్మాణ రంగానికి సంబంధించిన ఉత్పత్తులు, వాటి వ్యయాల వివరాలను తెలుసుకున్నారు. ఆర్డీవో మహేశ్వర్ మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు, ఇండ్లు, ప్లాట్లు కొనుగోలు చేయాలనుకున్న ప్రజలకు ఇలాంటి వేదికలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్నారు. ఇండ్లకు సంబంధించిన అన్ని వివరాలను అందించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. వైద్యులు నరేశ్, విజయలక్ష్మి మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధికి ఇలాంటి వేదికలు ఎంతో అవసరం అన్నారు. నమస్తే తెలంగాణ కరీంనగర్ బ్రాంచి మేనేజర్, బ్యూరో ఇన్‌చార్జి కే ప్రకాశ్‌రావు, యాడ్స్ మేనేజర్ రేణ మల్లయ్య, టీన్యూస్ స్టాఫర్ వేణుగోపాల్‌రావు, నమస్తే తెలంగాణ కరీంనగర్, ఆదిలాబాద్ ఎడిషన్ ఇన్‌చార్జిలు సుభాష్, సంపతి, స్టాఫర్ వెంకటస్వామి, అసిస్టెంట్ చీఫ్ ఫొటోగ్రాఫర్‌బాలకిషన్‌రావు పాల్గొన్నారు.

మాడల్ ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 20కి వాయిదా

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ): ఏప్రిల్ 13న నిర్వహించాల్సిన తెలంగాణ మాడల్ స్కూల్స్ ప్రవేశ పరీక్షను 20కి వాయిదావేసినట్టు మాడల్ స్కూల్స్ డైరెక్టర్ శ్రీనివాసచారి తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 10తో ముగియనుండగా, ఈ నెల 20 వరకు పొడిగించినట్టు తెలిపారు. ఏప్రిల్ 15న హాల్‌టికెట్లను విడుదల చేస్తామని, 20న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు 6వ తరగతిలో ప్రవేశాలకు, మధ్యాహ్నం 2నుంచి 4 గంటల వరకు 7వ తరగతి నుంచి 10వ తరగతిలోని ఖాళీల భర్తీకి ప్రవేశపరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 33,892 మంది దరఖాస్తు చేసుకున్నట్టు వెల్లడించారు.

ఇంటర్ ఎగ్జామ్స్ 80 మార్కులకే!

- 20 మార్కులకు ఇంటర్నల్స్.. నిపుణుల కమిటీ సూచనలు
- అంతా ఒకే అంటే వచ్చే విద్యాసంవత్సరం నుంచి అమల్లోకి

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ వార్షిక పరీక్షలను 80 మార్కులకే నిర్వహించనున్నారు. మరో 20 మార్కులకు ఇంటర్నల్స్/ప్రాజెక్ట్ వర్క్స్ చేపట్టనున్నారు. ఈ దిశగా ఇంటర్‌బోర్డు నిపుణుల కమిటీ కసరత్తు చేస్తున్నది. సిలబస్, పరీక్షావిధానంలో మార్పులపై చర్చలు నడుస్తున్నాయి. ఇంటర్‌బోర్డు పచ్చజెండా ఊపితే వచ్చే విద్యాసంవత్సరం నుంచి 80 మార్కులకే వార్షిక పరీక్షలను నిర్వహించి, మరో 20 మార్కులకు ఇంటర్నల్స్ నిర్వహిస్తారు.

తొలిసారిగా ఇంటర్నల్స్‌కు మార్కులు..

ఇప్పటి వరకు ఫస్టియర్ విద్యార్థులకు ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను ఇంటర్నల్స్‌గా నిర్వహిస్తున్నారు. ఇది క్వాలిఫైయింగ్ పేపర్ మాత్రమే. ఈ పరీక్షల్లో వచ్చిన మార్కులను రెగ్యులర్ మార్కులకు కలపడం లేదు. గతంలో ఎథిక్స్ అండ్ హ్యూమన్ వ్యాల్యూస్ ఎగ్జామ్‌ను సైతం ఇంటర్నల్ పరీక్ష రూపంలో నిర్వహించేవారు. ఇంగ్లిష్ ప్రాక్టికల్స్‌ను నిర్వహించడంతో ఈ పరీక్షను రద్దుచేసి ప్రస్తుతం బ్యాక్‌లాగ్ విద్యార్థులకు మాత్రమే నిర్వహిస్తున్నారు. తాజాగా ప్రతిపాదిత ఇంటర్నల్స్‌లో 20 మార్కులుంటాయి. ఈ మార్కులను రెగ్యులర్ మార్కులకు కలుపుతారు. అసైన్‌మెంట్లు/ప్రాజెక్ట్‌లు విద్యార్థులే సొంతంగా రాయాలి. ఇంటర్నెట్, వికీపీడియా నుంచి కాపీకొట్టడానికి వీల్లేదు. చాట్ జీపీటీ, ఏఐ టూల్స్ సహాయం తీసుకోకుండా విద్యార్థులు సొంతంగా అధ్యయనం చేసి ప్రాజెక్ట్ వర్క్ చేయాల్సి ఉంటుందని ఓ అధికారి తెలిపారు.

ప్రాజెక్ట్ వర్క్స్ ఇలా..

- అర్థశాస్త్రం విద్యార్థులు బడ్జెట్ పాఠంపై ప్రాజెక్ట్ వర్క్ చేయాల్సి ఉంటుంది. వీరు కుటుంబ బడ్జెట్, లేదా వ్యక్తిగత బడ్జెట్‌పై ప్రాజెక్ట్‌వర్క్ చేయాలి. ఉదాహరణకు హాస్టల్లో ఉండే విద్యార్థి తన వ్యక్తిగత ఖర్చులకు తల్లిదండ్రులు ఎంతిస్తున్నారు. వేటి వేటికి ఖర్చవుతున్నాయి. మిగులు ఎంత అన్న వివరాలను ప్రాజెక్ట్ రూపంలో రాయాల్సి ఉంటుంది.
- చరిత్ర సబ్జెక్టు విద్యార్థులు తమ ప్రాంతం లేదా సమీప ప్రాంతంలోని చరిత్ర గురించి ప్రాజెక్ట్‌వర్క్ చేయాల్సి ఉంటుంది. ఉదాహరణకు కరీంనగర్ జిల్లావాసులు శాతవాహనులు, వరంగల్ జిల్లావాసులు కాకతీయులు, హైదరాబాద్ విద్యార్థులు గోల్కొండ చరిత్ర గురించి ప్రాజెక్ట్ వర్క్ చేయాలి.
- పొలిటికల్ సైన్స్‌లో 'శాసనసభ నిర్మాణం అధికారాలు-విధులు' పాఠానికి సంబంధించి అసెంబ్లీ నిర్మాణం, తమ నియోజకవర్గ ఎమ్మెల్యేపై ప్రాజెక్ట్ వర్క్ చేయాలి.

ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో గోడ గడియారాలు

- వాచీలపై నిషేధం నేపథ్యంలో ఇంటర్‌బోర్డు ప్రత్యేక ఏర్పాట్లు
- గోడ గడియాల కొనుగోలుకు కాలేజీకి వెయ్యి రూపాయలు

హైదరాబాద్, మార్చి 8 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో గోడ గడియారాలు ఏర్పాటు చేయాలని ఇంటర్‌బోర్డు ఆదేశించింది. వాచీలపై నిషేధం విధించిన నేపథ్యంలో తాజాగా ఈ ఆదేశాలిచ్చింది. పరీక్షా కేంద్రాల్లో ప్రతి గదిలో ఒక వాచీని ఏర్పాటు చేయాలని, ఒక్కో వాచీని రూ. 100తో కొనుగోలు చేయవచ్చని ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య శనివారం ఆదేశాలిచ్చారు. సోమవారంలోగా పరీక్షాకేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మూడు గంటలపాటు పరీక్షలను నిర్వహించడంతో సమయం తెలుసుకునేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. గదుల్లో గడియారాలు లేకపోవడం, అప్రమత్తం చేయకపోవడంతో విద్యార్థులపై ఒత్తిడి పెరిగింది. ఇదే విషయంపై ఇటీవలే 'నమస్తే తెలంగాణ' దినపత్రిక కథనాన్ని ప్రచురించింది. స్పందించిన ఇంటర్‌బోర్డు తాజాగా వాచీల ఏర్పాటుకు ఆదేశాలిచ్చింది. రూ. వందకు వాచీలు మార్కెట్లో దొరుకుతాయా..? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇంటర్ పరీక్షా హాళ్లల్లో గోడ గడియారాల ఏర్పాటును తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ (టీజీఎల్‌ఏ)-475 స్వాగతించింది. ఒక్కో వాచీ రూ. వందకు రాదని, ఇంటర్ విద్య అధికారులే బల్క్‌గా కొని పరీక్షాకేంద్రాలకు అందజేయాలని అసోసియేషన్ అధ్యక్షుడు వస్కుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే సురేశ్ కోరారు.

Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No. 437, Near Velama Kalyana Mandapam, Devera Yanjaal, Shamirpet Mandal, Dist: Medchal - 500 078.
Published At Telangana Publications Pvt Ltd. 8-2-603/1/7,8,9. Krishnapuram, Road No.10, Banjara Hills, Hyderabad, 500 034, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Ph: +91 40 2329 1999, Fax: +91 40 2333 4242, 040-23291118, Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/37693.